


# ఆ కోర్కె

అడ్డేపల్లి సుచిత్రాదేవి

విద్య

ఎన్నో రోజుల తర్వాత భానుమతికి ంగా వేళ ఎంతో ఆనందంగా వుంది. మధ్యలో కరిగి పోయిన కలలు మళ్ళీ యిన్నాళ్ళకు కొత్త వూపిరి పోసుకోబోతున్నాయి. మనసులోని వుత్సాహం కాళ్ళలోకి ప్రవేశించినట్లు యాక్సిలేటర్‌ను బలంగా నొక్కింది. తేలిగ్గా, వేగంగా దూసుకు పోతోంది కారు.

ఇక మళ్ళీ ఇన్నాళ్ళకు భార్గవ తనని చూస్తూనే పరుగునవచ్చి చేతుల్లో వాలిపోయి మెరిసే కళ్ళతో, నవ్వులూ కబుర్లూ చెబుతాడు. ఓహ్, వూహలోనే ఎంత మధురంగా వుందా దృశ్యం?

మళ్ళీ ఆ మధుర క్షణాలు తన జీవితంలో వస్తాయనుకోలేదు. తన కోసమే అన్నట్లు రామూ ఫారిన్ నుంచి ఇండియా వచ్చాడు. చిన్నప్పట్నుంచి రామూకి తనంటే పిచ్చి ఆకర్షణ. తనేం చెయ్యమన్నా చేస్తాడు. ప్రస్తుతం ఫారిన్ రిటర్న్‌డ్ కదా కొంచెం బడాయి నేర్చుకున్నట్లున్నాడు. భార్గవ సంగతి చెప్పి తనడిగిన దానికి ఒప్పని చూసి చెబుతానన్నాడు. ఆ, అంతా పోజు చెయ్యకేం చేస్తాడు?

అప్పుడు యిన్నాళ్లూ అనుభవించిన రంపపు కోత నుంచి విముక్తి లభిస్తుంది. ఇక భార్గవ ఆట పాటలతో యిల్లు హోరెత్తి పోవాలి. అసలు భార్గవకి ఆట అంటే ఎంత వుత్సాహమో! ఒక్కనిమిషం ఒక్కచోట కదలకుండా కూర్చునేవాడు కాదు. పరుగులే కాని నడక తెలియదా ! అన్నంత హుషారుగా వుండేవాడు. అలాంటిది ...

